పోచమ్మ, ఎల్లమ్మ విగ్రహాల ప్రతిష్ఠాపన

దుండిగల్: ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని బీజేపీ జిల్లా ఇన్‌చార్జి అధ్యక్షుడు ఎస్. మల్లారెడ్డి అన్నారు. దుండిగల్ మున్సిపాలిటీ మల్లంపేటలో నూతనంగా నిర్మించిన మాల పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాల్లో శుక్రవారం అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆయన ముఖ్య అతిథిగా హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంబరీ ఆంజనేయులు, నర్సింగ్ రావు, సెంట్రింగ్ నర్సింహ, దూసకంటి రాజశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు



నిజాంపేట్: అర్హులైన వారందరికీ కల్యాణలక్ష్మి పథకం వర్తింస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొలను హన్మంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బాచుపల్లి పార్టీ కార్యాలయంలో గాజులరామారం డివిజన్ శ్రీరామ్‌నగర్, బేకారి గడ్డకు చెందిన సంగీతకు రూ.1,00,116 చెక్కును అందజేశారు. కార్యక్రమంలో మైసిగారి శ్రీనివాస్, గఫ్ఫార్, ఖలీం, ఆసిఫ్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఆహ్వానం అందజేత



శ్రీశైలంగౌడ్‌ను సన్మానిస్తున్న రాఘవేందర్‌గౌడ్

కుత్బుల్లాపూర్: బాచుపల్లిలోని ముత్యాలమ్మ దేవి, దుండిగల్‌లోని రాజరాజేశ్వరి దేవి, పోచమ్మ తల్లి ఆలయాల బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు షాపూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలంగౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రిక అందజేశారు. అదే విధంగా జాతీయ యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొనాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ మాజీ అధ్యక్షుడు కూన రాఘవేందర్ గౌడ్ ఆయనను ఆహ్వానించారు.

పండుగ సాయన్న స్ఫూర్తిని కొనసాగించాలి

- ఘనంగా జయంతి వేడుకలు
- నివాళులర్పించిన నేతలు, సంఘాలు

రంగారెడ్డినగర్: తెలంగాణ రాబిన్ హుడ్‌గా పేరు గాంచిన పండుగ సాయన్న పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని కుత్బుల్లాపూర్ ముదిరాజ్ సంఘం యువజన అధ్యక్షుడు ఉదయ్ గంజి అన్నారు. శుక్రవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో డీఎఫ్‌సీఎస్ చైర్మన్ మన్నెరాజుతో కలిసి పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బహుజనుల ఐక్యతకు సహపంక్తి భోజన కార్యక్రమాలు చేపట్టారన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రామకృష్ణ, మహిళా అధ్యక్షులు పద్మ, సుగ్రీవుడు, కోట సందీప్, వేణు, మధు, ఆంజనేయులు, గిరి, మహేష్, రవి తాటికొండ, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ సర్కిల్ చౌరస్తాలో సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉదయ్



గాజులరామారం చౌరస్తాలో .. ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతుల రమేష్

గాజులరామారం చౌరస్తాలో..

గాజులరామారం చౌరస్తాలో జరిగిన వేడుకల్లో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు దొంతుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరై పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, పుట్టి శివ, విష్ణువర్ధన్, కిష్టయ్య, భూపేష్, గోపాల్, సంజయ్ పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

కుత్బుల్లాపూర్: అభివృద్ధిలో స్థానిక సంక్షేమ సంఘాలు భాగస్వాములు కావాలని సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం శ్రీకృష్ణనగర్‌లో రూ.20 లక్షల జీహెచ్ఎంసీ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు పుప్పాల భాస్కర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో శ్రీకృష్ణనగర్ అధ్యక్షుడు దారం శివ గుప్తా, మాజీ అధ్యక్షుడు బషీరుద్దీన్, స్థానికులు సత్యనారయణ గుప్తా, నిరంజన్, శివ నాయక్, సునీల్, లతా రెడ్డి, సంధ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ

వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు

కుత్బుల్లాపూర్: వర్షపు నీరు రోడ్లపై నిల్వ ఉండకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు తొలగించాలని కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ నర్సింహులు అన్నారు. జీడిమెట్ల డివిజన్ పైపులైన్ రోడ్డులో గురువారం కురిసిన భారీ వర్షానికి వర్షపు నీరు, డ్రైనేజీ సమస్యతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. జీహెచ్ఎంసీ ఇంజనీర్ అనురాగ్, వాటర్ వర్క్స్ మేనేజర్ అనూషతో కలిసి శుక్రవారం పర్యటించారు. వర్షం పడిన ప్రతి సారి రోడ్లు చెరువులను తలపిస్తున్నాయని, డ్రైనేజీ నీరు పొంగి రోడ్లపై ప్రవహిస్తుందని సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత్ సింహారెడ్డి అధికారులను కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, రమణ రెడ్డి, మూర్తి, బోస్ బాబు, అనిల్ దేశయ్, నాగేందర్, సరస్వతి, అచ్యుత్ రెడ్డి పాల్గొన్నారు.

కొంపల్లిలో పీఎంజే జ్యువెల్స్ షోరూం ప్రారంభం



కుత్బుల్లాపూర్: పీఎంజే జ్యువెల్స్ కొంపల్లి శాఖ నూతన షోరూంను శుక్రవారం పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుషల్ కుమార్ కంకారీయ, మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కుమార్ కంకారీయ, సీఈఓ కిరణ్ షిండే ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. నగరంలో ఇది 8వ షోరూం అని, సంప్రదాయ, ఆధునిక శైలిలో రూపొందించిన నెక్లెస్‌లు, చెవిపోగులు, గాజులు, ఇతర ఆభరణాలు కస్టమర్లను ఆకట్టుకుంటాయన్నారు. కొంపల్లి ప్రాంత ప్రజలకు ఉత్తమ నాణ్యత కలిగిన ఆభరణాలను, పీఎంజేకి చెందిన ప్రత్యేకమైన సేవలను అందిస్తుందన్నారు. కార్యక్రమంలో పీఎంజే జ్యువెల్స్ స్టేట్ హెడ్ దీపక్ చౌదరి, క్లస్టర్ మేనేజర్ చక్రవర్తి, కొంపల్లి స్టోర్ హెడ్ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

దుండిగల్: నేటి సమాజంలో ఆధునికత అగ్రస్థానంలో ఉందని, నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని టెక్ మహేంద్రా క్యాపబిలిటీ డెవలప్‌మెంట్ ఏఐ హెడ్ మల్లాది నాగార్జున్ అన్నారు. దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ కళాశాలల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి నాగార్జున్‌తో పాటు జేపీ మోర్గాన్ ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్ వైస్ ప్రెసిడెంట్ మారియా డేవిడ్, గ్లోబల్ లాబలింగ్ ఫార్మసిటికల్స్ డైరెక్టర్ మనీష్ దుబే ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. బీటెక్, బీ ఫార్మసీ, ఎంబీఏ విభాగాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు పట్టాలు అందజేశారు. కళాశాల డైరెక్టర్ పి.శ్రీధర్, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ అను శ్రేయారెడ్డి, చైర్మన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాళ్లు మురళి ప్రసాద్, అర్ణబ్ మాలిక్ పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



రంగారెడ్డినగర్: సీఐఈ గాంధీనగర్ ఇండస్ట్రీయల్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పవర్‌టెక్ ట్రాన్స్‌ఫార్మర్స్ ఇండియా ప్రైవేట్ లిమిడెట్ చైర్మన్ పైడిపల్లి స్వామి సొసైటీ చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా హైదరాబాద్ కెమికల్స్‌కు చెందిన ఎస్.ఏ.అఖిల్, ప్రధాన కార్యదర్శిగా శ్రీసాయికృపా ఇంజనీరింగ్ వర్క్స్ ఎండీ రవీందర్‌రావు, సంయుక్త కార్యదర్శిగా వీసురా ఈపీఎస్ ప్యాకర్స్ అండ్ మినరల్స్ ఎండీ సుధాకర్, కోశాధికారిగా నీలు ఇండస్ట్రీస్ అధినేత శివకుమార్‌లతో పాటు కార్యవర్గ సభ్యులుగా జగదీష్, రాచమల్ల శివార్జున్, సయ్యద్ బహ్రుద్దీన్, సురేష్ నియమితులయారు. ఈ ఎన్నికలను జీడిమెట్ల జోనల్ మేనేజర్ అనురాధ, జీడిమెట్ల పారిశ్రామికవాడ కమిషనర్ స్రవంతి పర్యవేక్షించారు. నూతన కార్యవర్గానికి నియామక పత్రాలు అందజేశారు.

15న పింఛన్‌దారుల మహాగర్జన

కుత్బుల్లాపూర్: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి కావస్తున్నా పింఛన్‌లు పెంచకుండా తాత్సర్యం చేస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి వాసుదేవరావు మాదిగ అన్నారు. శుక్రవారం ఐడీపీ జీడిమెట్ల పరిధి నరసింహ బస్తీలో సిలువేరు శ్రీనివాస్‌మాదిగ ఆధ్వర్యంలో దివ్యాంగులు, చేయూత ఫించన్‌దారులతో సమావేశమయ్యారు. ఈ నెల 15న పింఛన్‌దారుల మహాగర్జనను విజయవంతం చేయాలన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా అభియాన్

కుత్బుల్లాపూర్: దేశ ఐక్యతకు, మన జాతీయ జెండా చిహ్నంగా నిలుస్తుందని బీజేపీ కొంపల్లి మున్సిపల్ అధ్యక్షుడు పెద్దబుద్దల సతీష్‌సాగర్ అన్నారు. శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో కొంపల్లి మున్సిపల్ పరిధిలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా రాయల్ పార్క్, అశ్విని కాలనీ, గజానన్ హోమ్స్, నూజివీడు సీడ్స్ ప్రాంతాల్లో ఇంటింటికీ తిరుగుతూ జాతీయ జెండాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సరిత రావు, అసెంబ్లీ కో కన్వీనర్ శివాజీ రాజు, నాయకులు మధు, ఉప్పరి మహేందర్, హర్ ఘర్ తిరంగా అభియాన్ కన్వీనర్ మాధురి, కో కన్వీనర్లు తిరుపతి, అజయ్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో రక్షాబంధన్ వేడుకలు



వేంకటేశ్వరనగర్ సత్‌జ్ఞాన్ హైస్కూల్‌లో..

కుత్బుల్లాపూర్: నియోజకవర్గంలో ఒకరోజు ముందే రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు ఒకరికొకరు రాఖీ కట్టుకుని నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష అంటూ ప్రతిజ్ఞ చేశారు.



బోధివృక్ష ఒలంపియాడ్‌లో..



భౌరంపేట్‌లోని శిఖర హైస్కూల్‌లో..